**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 22 జులై 2025 పేజీలు : 6 వెల : 5.00


## బంగ్లాలో విమాన ప్రమాదం సాయం చేసేందుకు సిద్ధం ప్రధాని మోదీ




బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్ అండగా ఉంటుందని, అన్నివిధాలా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. "ప్రమాద వార్త తెలిసి షాక్‌కు గురయ్యా. మృతుల్లో చాలా మంది యువ విద్యార్థులు ఉన్నారు. చాలా బాధ అనిపించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని మోదీ అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం ఢాకా సమీపంలోని పాఠశాలపై కూలిపోయిన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో పైలట్‌తోపాటు 16 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 100 మందికి పైగా క్షతగాత్రులయ్యారు.

## ఈటల బండి ఎపిసోడ్ పై అధిష్టానం మౌనం ఎందుకో



తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమీ ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు. ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్థానం చూస్తే అవగతమౌతుంది. ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆదుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. ఈ విషయంలో ఈటల ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మనస్పర్ధలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని పార్టీ సూచిస్తుంది. అయితే వీరిద్దరి ఎపిసోడ్ ను పార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

## కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం




**-వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీపై దిశా నిర్దేశం...**

కరీంనగర్, జూలైకరీంనగర్ సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్దం చేశామని అన్నారు.

## బోనాల ఉత్సవాలలో డిష్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలహార బండిని ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు




**-మనకు మళ్లీ మంచి రోజులు వస్తాయి మన ప్రభుత్వం వస్తుంది మాజీ మంత్రి హరీష్ రావు...**

**చేగుంట జూలై 21(మన వార్త ప్రతినిధి నరేందర్)**

కెసిఆర్ నాయకత్వంలో మెదక్ జిల్లా చేగుంటకు కాలేశ్వర జలాలు రావడం జరిగిందని, గతంలో ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి నేషనల్ హైవే బ్రిడ్జిలు నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ ఉత్సవాల్లో భాగంగా డిష్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలహారబండిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎస్సి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మెదక్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలహారం బండిని ప్రారంభించారు, ఉత్సవాలకు హాజరైన వారికి డిష్ రాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుల మధ్య ఉత్సవాలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ చేగుంట లో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు సికింద్రాబాద్ లస్కర్ బోనాలను తలపిస్తున్న విధంగా ఎంతో ఘనంగా నిర్వహించారని చాలా ఆనందంగా ఉందని,కెసిఆర్ పాలనకు నేటి పాలనకు తేడా ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని, వారన్నారు, రాబోయే రోజుల్లో తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని మెదక్ జిల్లాకు చేగుంట మండలానికి కాలేశ్వరం జలాలతో పాటు చిన్న శంకరంపేట కెనాల్ ద్వారా నీరు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆయన తెలిపారు, తూప్రాన్ రామాయంపేట ను రెవెన్యూ డివిజన్ చేసింది కూడా టిఆర్ఎస్ అని రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, రంగయ్య గారి రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, మంచికట్ల శ్రీనివాస్, చిన్న శంకరంపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జీవన్ రావు, ఆలీ, అన్నం రవి, ఇది గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు.. వచ్చే 3 రోజుల వెదర్ రిపోర్ట్




తెలుగు రాష్ట్రాల్లో వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులతోపాటు పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. నిన్నటి పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ తీరములో కొనసాగిన ఉపరితల ఆవర్తనం ఈరోజు దక్షిణ ఒడిశా మరియు పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉన్నది. తూర్పు-పశ్చిమ ద్రోణి దాదాపుగా13ళీ ఉత్తర అక్షాంశము వెంబడి, మధ్య కర్ణాటక నుండి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో కొనసాగుతుంది. జూలై 24, 2025 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.

## చందంపేటలో ఘనంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు...



**-చిన్న శంకరంపేట...**

**జూలై 21(మన వార్త ప్రతినిధి నరేందర్)**

గత 50 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం శ్రావణమాసం బోనాలు ఊరేగింపు చేసేదని ఐదు సంవత్సరాల నుండి హైదరాబాదులోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం వద్ద బోనాలు తీసిన రోజే ఆషాడ మాసం అమ్మవార్లకు బోనాలు తీయడం జరుగుతుందని మాజీ ఎంపీటీసీ శివకుమార్ బిఆర్ఎస్ నాయకులు స్వామి రాజులు తెలిపారు, చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో పోచమ్మ, ముత్యాలమ్మ, దుర్గమ్మ, లకు బోనాల ఉత్సవాలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, జల పందిరి, పోతురాజుల విన్యాసం, డప్పు చప్పుల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించారు, గ్రామంలో కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి నుండి బోనాలు తీసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రదక్షణ చేసి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి గ్రామంలో బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అందరం ఏక తడిపై ఉండి బోనాలు అమ్మవార్లకు సమర్పించుకొని మొక్కులు చెల్లించడం జరుగుతుందని, బోనాల ఉత్సవాల మర్నాడు వనభోజనాల కార్యక్రమం కూడా చేయడం జరుగుతుందని వారు తెలిపారు, అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని, వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు,

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**-నరేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు..**

**జహీరాబాద్, జులై 21 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన మేరకు శాంతి చిహ్నంను సూచిస్తూ ద వైట్ టీ షర్ట్ ఇన్షిఎటివ్ లో భాగంగా జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ గ్రామంలో ఆదివారం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాలు లబ్ధి పొందని వారిని గుర్తించి అర్హులుగా ఉంటే పథకాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, కార్యదర్శి ప్రేమ్, నాయకులు సోహెల్, సంగమేష్, సంతు, శ్రీకాంత్, స్వరాజ్, మల్లేష్, ఖాదర్, రాజేష్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సన్న వడ్లకు క్వింటాలకు 500 ఇస్తామన్న బోనస్ ని వెంటనే చెల్లించండి...



**-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి మండల అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు...**

**-చిన్న శంకరంపేట...**

**జులై 21 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చాలని, రైతులకు సన్న వడ్ల క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రైతులకు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని బిజెపి చిన్న శంకరం పేట మండల శాఖ అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన డిమాండ్ చేశారు, రైతులకు ఇయ్యవలసిన బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని లేకపోతే గ్రామాలలో కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ప్రభుత్వ కార్యాలయాలను కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సురేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, ఓబిసి అధ్యక్షులు తాళ్ల శివశంకర్, యువమోర్చా నాయకుడు మధు, బూత్ అధ్యక్షులు కిషోర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు


## చెత్తను తొలగించండి మా ఆరోగ్యాలను కాపాడండి...



**నార్సింగి జూలై 21(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల కేంద్రం నుండి మీర్జాపల్లి వెళ్ళే రహదారి పక్కన పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాలువలు నిండి దుర్వాసన వెదజల్లుతుంది మురుగు కాలువలు నిండడంతో దోమలకు, క్రిమి కీటకాలకు నిలయాలుగా మారాయి. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు సంవత్సరం క్రితం ఇక్కడి మురుగు కాలువను శుభ్రం చేశారని నాటినుండి నేటి ఇప్పటి వరకు మురుగు కాలువను శుభ్ర పరచలేదని తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో ఎన్ని సార్లు విన్నవించుకున్నా తమ మొర పట్టించుకునే నాథుడే లేరని వారు ఆరోపించారు. శిశు మందిర్ పాఠశాల వద్ద చెత్త పేరుకు పోయి దుర్వాసనను వెదజల్లుతూ పాఠశాలకు చదువుకోవడానికి వచ్చి వెల్లే వారికీ ఇబ్బందికరంగా మారింది. చెత్త ఉండడం వల్ల పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అసలే వానాకాలం విష జ్వరాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, చెత్త ఎత్తకపోవడం, మురుగు కాలువలు శుభ్ర పరచక పోవడంతో తాము రోగాల పాలు అయితే బాధ్యులు ఎవరని, తమ పరిస్థితి ఎలాగ అని వాపోతున్నారు. ఒక పక్క ప్రభుత్వం ఫ్రైడే డ్రై డే పేరుతో దోమలు వ్యాప్తి, చెందకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా రోగాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా, ఇక్కడ మాత్రం పట్టించుకునే నాథుడే కనబడడం లేదు. గ్రామ పంచాయతీ కార్మికులు ప్రధాన రోడ్డులో ఉన్న చెత్తను సేకరిస్తు కొన్ని చోట్ల మాత్రం సేకరించడం లేదు. పన్నులు సక్రమంగా చెల్లించినా తమ పై చిన్న చూపు ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంభందిత అధికారులు వెంటనే స్పందించి చెత్త సేకరణ చేబట్టి, మురుగు కాలువలను శుభ్ర పరచాలనీ కోరుతున్నారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు..




**-ఎల్ వో సి అందజేసినందుకు స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు...**

**నిజాంపేట జూలై 21 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2,50,000 ఎల్ఓసి అందజేయడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు మైసవ్వ అనారోగ్యానికి గురి కావడంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో 2 లక్షల 50 వేల ఎల్ఓసి చెక్కును కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు రాజుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్ఓసికి సహకరించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కు, మైనంపల్లి హనుమంతరావుకు ఎల్లవేళల రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు...



**-పిచ్చి మొక్కలకు గడ్డి మందు పిచ్కారి...**

**నిజాంపేట జూలై 21 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

వర్షాకాలం సీజనల్ వ్యాధులను నేపథ్యంలో పారిశుద్ధ్యం పై గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గ్రామ కార్యదర్శి మమత ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులు కలుపు మొక్కలకు గడ్డి మందు పిచికారి చేస్తున్నారు. కార్యక్రమంలో నర్సిములు, కొమ్మట రాజు, పోచవ్వ, ఎల్లవ్వ, జాముని, ఎల్లయ్య లు ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా సుకుమార్



**జహీరాబాద్, జులై 21 (మన వార్త):** వ్యవసాయ కార్మిక సంఘం జహీరాబాద్ మండల కమిటీ అధ్యక్షులుగా ఎస్ సుకుమార్ ఎన్నికయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాంచందర్ అధ్యక్షతన జహీరాబాద్ మండల కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుకుమార్, ప్రధాన కార్యదర్శిగా బి నర్సింలు, ఉపాధ్యక్షులుగా తుల్జారాం, కౌడి నర్సింలు, ఇస్మాయిల్, లలితమ్మ, సహాయ కార్యదర్శులుగా పెంటమ్మ, లక్ష్మణ్, కోశాధికారిగా గోవర్ధన్, సోషల్ మీడియా కన్వీనర్ గా రాజు, కమిటి సభ్యులుగా బాలరాజు, నరసమ్మ, బీరప్ప, రత్నయ్య, సుబ్బమ్మ తదితరులు ఎంపికయ్యారు.

## కొత్తగూడెం సిపిఐ 52వ డివిజన్ కార్యదర్శిగా బానోత్ ధనరాజ్ సహాయ కార్యదర్శిగా ముత్యాల అజయ్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 21 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డివిజన్ మహాసభలో జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమే నిరంతరం నిరుపేదలకు అండగా ఉంటుందని కార్మిక శ్రామిక వర్గ పోరాటంలో ముందు నిలుస్తుందని ఎర్రజెండా నిరుపేదలుగా అండగా ఉంటుందని సామాన్య ప్రజలను కాపాడుకోవడంలో ఎర్రజెండా సిపిఐ ముందుంటుందని ఆయన అన్నారు కొత్తగూడెం 52వ డివిజన్ కార్యదర్శిగా బానోత్ ధనరాజ్ గారిని సహాయ కార్యదర్శిగా ముత్యాల అజయ్ యాదవ్ మరో సహాయ కార్యదర్శిగా బత్తుల సత్యనారాయణ ను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కామల్ల రాజ్ కుమార్ మొహమ్మద్ సోహెల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ గారు పలురు సిపిఐ నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

## వాహన తనిఖీలో గంజాయి లభ్యం



**జహీరాబాద్, జులై 21 (మన వార్త):** వాహనాల తనిఖీలో ఎండు గంజాయి లభించినట్లు కోహీర్ ఎస్ఐ సతీష్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయం లో, దిగ్వాల్ గ్రామ శివారు నయారా పెట్రోల్ పంపు ముందు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్ప్లెండర్ ద్విచక్ర వాహనం నంబర్ ఎపి 23 ఏయం 6521 ను తనిఖీ చేయగా, వాహన చోదకుడి వద్ద 400 గ్రాముల ఎండు గంజాయి లభించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితుడిని మంగలి రవీందర్ తండ్రి మాణిక్, గ్రామం దప్పూర్, మండలం న్యాల్కల్ గా గుర్తించి అరెస్టు చేసి జైలు కు తరలించినట్లు వివరించారు.

## కేజీబీవీ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్....



**-ప్రభుత్వ సదుపాయాలను విద్యార్థులు వినియోగించు కోవాలి....**

**-ఉన్నత విద్యను అభ్యసించి క్షేత్ర స్థాయిలో నిలవాలి....**

**-జిల్లా స్థానిక సంస్థల అదనప కలెక్టర్ భాస్కరరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను విద్యార్థినిలు ఉపయోగించు కుంటూ మంచిగా చదువుకోవాలని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ భాస్కరరావు అన్నారు. సోమ వారం రోజు భువనగిరి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) స్కూల్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థినీనులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా..లేదా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏఎన్ఎం రావడం లేదని తెలుసుకొని వెంటనే డీఈఓ తో ఫోన్లో మాట్లాడి కొత్తవారిని తీసుకోవాలని డి.ఈ. ఓ కి చెప్పడం జరిగింది.పాఠశాలలో విద్యార్థినిలు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు స్కూల్ కి ఒక వాటర్ ట్యాంక్ పంపించ వలసిందిగా సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. పాఠశాల యూనిఫార్మ్ అందరికీ వచ్చాయా..లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరిపోను టీచర్స్ ఉన్నారా..లేరా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించు కుంటూ స్నేహ పూర్వకంగా అందరూ కలసి ఉంది మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు , గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొండచిలువ పట్టివేత....



**పెబ్బేరు.జూలై21 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలోని ఓ నివాసంలో కొండచిలువను స్నేక్ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలో పెళ్లూరి కృష్ణయ్య మూడో సంతానమైన పెళ్లూరు చెన్నకేశవులు ఆదివారం రాత్రి భోజనం చేసి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చి వరండాలో పరుపులు వేసుకొని పడుకోన్నాడు గాఢ నిద్రలోకి జారుకున్నాడు సరిగ్గా తెల్లవారుజామున 3:45 గంటల సమయంలో కుక్కలు అరుస్తున్న శబ్దాని విని లేచి పడుకున్న పరుపులో ఏదో కదులుతున్నట్లు గ్రహించి చూడగా గ్రామస్తులకు ఎవరికైనా ఏ పాములు వన్యప్రాణులు కనబడినతే వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగలరని సూచించారు.బంధించిన కొండచిలువను సురక్షితమైన అడవి ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల సమక్షంలో వదిలివేస్తానని తెలిపారు.కొండచిలువ పొడవు 7 ఫీట్లు, బరువు 13 కేజీలు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్, సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్,అవినాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి..




**–రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్...**

**పెబ్బేరు. జూలై 21 (మన వార్త ప్రతినిధి)** టీయూడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ స్టేట్ సెక్రటరీ గుండ్రాతి మధు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న టీయూడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రతి సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య,వైద్యం,అక్రిడిటేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని చెప్పారు. తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు,వాకిటి శ్రీహరి,స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్,ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్,యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్నారని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వారిని కోరనున్నట్లు తెలిపారు. కమిటీలో ఉండేవారే లీడర్లు కాదని, సభకు వచ్చే ఒక్క జర్నలిస్టు లీడరేనని అన్నారు. జిల్లా మహాసభలకు అన్ని మండలాల నుంచి యునియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇటీవలే న్యాయవాద పట్టా అందుకున్న సీనియర్ జర్నలిస్టు పౌర్ణా రెడ్డిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు వనపర్తి నుంచి వచ్చిన యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాధవరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్,జర్నలిస్టులు ఊషన్న,శ్రీనివాసరావు,రాజు,మణ్యం, ఎద్దుల శివరాజు. నరసింహరాజు,అరుణ్,ఎన్.శ్రీనివాస్,రవికాంత్,విజయ్ కుమార్,బాలరాజు,కిరణ్ కుమార్ గౌడ్,రాజేంద్రప్రసాద్, గోపాలకృష్ణ,ఎ.విజయ్, పరుశరాముడు,కె.ఎం. భాషా,అతీక్,మణ్నెం,రమేష్,నాగరాములు,రాంబాబు,రామకృష్ణ,రంజిత్,తరుణ్,ప్రకాష్,గోపి,నాగరాజు, మహేష్, శంకర్,మిద్దె రాములు,శ్రీకాంత్,బద్రుద్దీన్, గోవిందు,రాజేష్,ఎం. రాములు,ఎ. రాము,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉజ్జయిని మహాకాళి మాత దేవాలయ వార్శికోత్సవ వేడుకలు...



**చేగుంట జూలై 21 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ ద్వితీయ వార్శికోత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాలలో భాగంగా నేడు అమ్మవారికి సమర్పించిన చీరల వేలంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉసికే శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ ద్వితీయ వార్శికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాలు దాతల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మూడు రోజులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయడం అదేవిధంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావడం జరిగిందని ఆయన తెలిపారు,, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**గజ్వేల్ జూలై 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం,రాష్ట్రంలో 31 జిల్లా పరిషత్ లు ఉంటే, 16, 18 పరిషత్ లు బిఆర్ఎస్ సొంతం చేసుకోబోతున్నది. సిద్దిపేట జిల్లాలో 26 మండలాలు ఉంటే, మెజార్టీ మండలాల్లో గెలవాల్సిన అవసరం ఉంది. అందరం కలిసి ఒక కుటుంబం లాగా పని చేయాలి. ఆత్మ విశ్వాసం ఉండాలి కానీ అతి విశ్వాసం ఉండకూడదు ఎట్లుండె తెలంగాణ ఎట్ల అయ్యింది అనేది ప్రజలకు అర్థం అయ్యేటట్లు చెప్పాలి. ఆరోజు నీళ్ళు ఎట్ల వచ్చాయి ఈ రోజు మంచి నీళ్లు ఎట్ల వస్తున్నయి కేసీఆర్ ఉండగా ఇంటింటికి వచ్చి చెత్త తీసుకుపోయే వారు ఇప్పుడు దిక్కులేదుడీజిల్ పోయించేందుకు పైసలు లేక తాళాలు అప్పజెప్పి వెళ్లిపోయిన పరిస్థితి లేదు చెత్త ఎత్తెటోళ్లు లేరు,బుగ్గలు వేసేవాళ్లు లేరు మంచి నీళ్ల పైపు పగిలిపోతే అతుకపెట్టేవాడు లేడు. కొత్తగ చేసింది లేదు, ఉన్నది నడిపించే సత్తా లేదు. ఇవన్నీ స్వీయ అనుభవంలో ఉన్నవే. ప్రజలకు గుర్తు చేస్తే చాలు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు అని మాట తప్పిండు. 12వేల ఉద్యోగాలు ఇచ్చి, 60వేలు ఇచ్చినం అని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నరు. కేసీఆర్ లక్షా 68వేల ఉద్యోగాలు ఇచ్చారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అశోక్ నగర్ లోని విద్యార్థులు, నిరుద్యోగులు సిద్దమయ్యారు రాహుల్ గాంధీ పత్తా లేడు, రేవంత్ రెడ్డి పోలీసు వలయం పెట్టుకొని తిరుగుతున్నడు. అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు పెంచుతా అని మోసం చేసిండు. కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదు, కాని రకరకాల కారణాలు చెప్పి 2లక్షల పింఛన్లు కోత పెట్టిండు అవ్వాతాతలకు ఇద్దరికి పింఛన్లు ఇస్తమని మాట తప్పిండు రేవంత్ రెడ్డి నాలుగు వేల పెంపు దేవుడెరుగు 20నెలల్లో రెండు నెలల పింఛన్లు ఎగ్గొట్టిండు. ఏపిలో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనొచ్చు అని నాడు చంద్రబాబు అన్నడు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలో ఎకరం అమ్మితే, ఆంధ్రాలో పది ఎకరాలు వచ్చే పరిస్థితి వచ్చిందన్నడు. కానీ ఇప్పుడు రేవంతు సీఎం అయ్యాక సీన్ మల్లా రివర్స్ అయ్యింది. మన జిల్లా మీద పగబట్టినట్లు చేస్తున్నారు. ఒక్క రూపాయి ఇవ్వడం లేదు. నిధులు జిల్లాకు ఆపారు. అందరం కలిసి పని చేయాలి. వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. గజ్వేల్ ప్రతిష్టను పెంచింది కేసీఆర్ అన్ని ఎంపీటీసీలు జెడ్పీటీసీలు గులాబి జెండా ఎగరాలి, అందరు కలిసి పని చేయాలె అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళికి ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ జూలై 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళినీ సోమవారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈ నెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా కోరుకుంటూ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి కి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు,

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డిని కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ జూలై 21( మన వార్త ప్రతినిధి జీ మురళి)** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈ నెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా కోరుకుంటూ ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

# పిడుగుపాటుకు 15 మేకలు మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 21 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లో కేసు పాక పుల్లయ్య తన భార్య సీతారాములు తన పెద్ద కుమారుడు శ్రీను తో కలిసి మేకలు మేపుటకు సుజాతనగర్ పరిసర ప్రాంతా లో సుజాతనగర్ గుండా రాఘవపురం వెళ్లే రహదారి మధ్యలో గల జామాయిల్ తోటలో మేకలు మేపుతుండగా ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడింది ఒక్కసారిగా వాళ్లు విద్యుత్ ఘాతానికి లోనైనట్టుగా అనిపించి కిందపడిపోయారు తేరుకొని చూసే వరకు తాను మేతకు తెచ్చిన మేకలు 15 మేకలు ఒకేసారిగా మృత్యువాత పడ్డాయి మృతి చెందిన ఒక్కొక్క మేక విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వము ఆదుకొని మృతి చెందిన మేకలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేశారు.

## ఆసుపత్రి లో వ్యక్తి మృతిపోలీసులకు పిర్యాదు



**జహీరాబాద్ జులై 21 (మన వార్త):** జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన ఓ వ్యక్తి విషయమై జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్లో పిర్యాదు వచ్చినట్లు ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ ఇస్మాయిల్ (40) తండ్రి జిలానీ, జహీరాబాద్ పట్టణం రాంనగర్ లో ఉంటూ హమాలీ పని చేస్తున్నాడు. ఇస్మాయిల్ ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో పట్టణంలోని మహేశ్వరి సినిమా హాలు వద్ద పడి ఉండగా, అతని స్నేహితులు ఇక్బాల్, సమీ ఇద్దరు కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇస్మాయిల్ ఆదివారం రాత్రి సుమారు 10 గంటలకు చని పోయినట్లు విధుల్లో ఉన్న వైద్యులు నిర్ధారించారు. మృతుడి అన్న అఖిల్ (42) తండ్రి జిలానీ, నివాసం బేగంపేట హైదరాబాద్ నివాసి విషయం తెలుసుకుని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జక్కని సంజయ్



**శంకరపట్నం:జూలై21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ సోమవారం పరామర్శించారు. మండలంలోని వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ గౌడ్ ఇటీవల కరెంటు షాక్ తో మరణించగా సోమవారం ఆయన కుటుంబ సభ్యులను కలిసి రాకేష్ గౌడ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. యవ్వన కాలంలో తిరిగిరాని లోకాలకు వెళ్ళాడని చింతించారు. తీవ్ర వేదనతో ఉన్న భార్య తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. పిల్లల చదువులకు సహకరిస్తానని మాట ఇచ్చారు. చింతగుట్ట గ్రామానికి చెందిన బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బొంతల సంపత్ తల్లి బొంతల నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారితో మాట్లాడారు. ఆయన వెంట నాయకులు ఆడెపు నరసయ్య,కలకోట సమ్మయ్య,బంట్టు రాజు కుమార్,చల్ల రాజు,తదితరులు ఉన్నారు.

# బోనాల పండగనూ పట్టించుకోని అక్రమ బోర్లు స్పందించని ఎమ్మార్వో పై ప్రజల్లో ఆగ్రహం




**మల్కాజ్గిరి జిల్లా జూలై 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో బోనాల పండుగ శోభ కొనసాగుతుంటే, కొందరు ప్రభావవంతులు పండగ రోజులలో అక్రమ బోర్ల పనులు జరిపించారు. అదేరోజు పండుగ కావడంతో కాలనీ ప్రజలు ఆనంద వాతావరణంలో ఉండగా, ఒక్కొక్కే వెంచర్లో నాలుగు నుంచి ఐదు బోర్లు వేయడంతో భారీ శబ్దాలు, యంత్రాల గగ్గోలు వలన శాంతమైన పండుగ రోజు కల్లోలంగా మారింది. పండుగ రోజున శబ్ద కాలుష్యం.. పిల్లలు, వృద్ధులకు అసహ్యంబోనాల సందర్భంగా ఆలయాలు, ఇళ్ల వద్ద పూజలతో ప్రజలు భక్తి తళుకులలో ఉండాల్సిన వేళ, బోరు యంత్రాల గర్జనలు కలకలం సృష్టించాయి. పెద్ద శబ్దాల వల్ల వృద్ధులు, చిన్నారులు అసౌకర్యానికి గురవుతున్నారు. పండుగ శోభను భంగం చేసిన ఈ చర్య పై స్థానికుల ఆవేదనఒక నివాసి మాట్లాడుతూ. “పండుగ రోజు అయినా శబ్దాలతో శాంతి లేకుండా చేశారు. ఏకంగా నాలుగు బోర్లు వేసేంత వరకు ఎవరూ ఆపలేదు. ఎమ్మార్వోకి సమాచారం ఇచ్చినా స్పందన లేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ ఏమి పట్టించుకోని ఎమ్మార్వో.ఆర్ ఐ.గత మూడు రోజులుగా , ఒకే వెంచర్లో అనుమతులు లేకుండా బోర్లు వేయడం చట్ట విరుద్ధం అయినప్పటికీ, సంబంధిత ఎమ్మార్వో నుండి ఎటువంటి స్పందన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజాప్రతి నిధులు స్పందించాలని డిమాండ్ఈ ఘటనపై వెంటనే స్పందించి దర్యాప్తు జరపాలని, పండుగ రోజున ప్రజల మనోభావాలను గౌరవించకుండా అక్రమంగా బోర్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి...



**-మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్...**

**దేవరకద్ర,జులై21(మన వార్త ప్రతినిధి)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం శంకరమ్మపేట గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజానీకాన్ని మోసం చేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల కో ఆప్షన్ చాంద్ పాషా, విజయేందర్ రెడ్డి,మాసన్న, రాజకుమార్,రవికుమార్,డబ్బ కృష్ణయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్రయ్య,శంకర్,కృష్ణయ్య, చంద్రయ్య,తిరుపతయ్య,రాజ్ కుమార్,గిరిబాబు,అంజి,గర్వి వెంకటేష్,గర్వి నాగన్న, రంగం కొండన్న,నరసింహ,వాకిటి రాములు,శివ,శ్రీను సాగర్, రమేష్,తిరుపతయ్య, ఆంజనేయులు,నరేష్,శ్రీకాంత్, అరుణ్ మరియు గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భార్య కనిపించడం లేదని భర్త పిర్యాదు



**జహీరాబాద్, జులై 21 (మన వార్త):** తన భార్య కనిపించడం లేదని ఓ వ్యక్తి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి పూజా (22) భర్త కుమ్మరి శ్రీనివాస్ గ్రామం హుగ్గెల్లి, మండలం జహీరాబాద్ ఈ నెల 18 శుక్రవారం రాత్రి 9 గంటలకు భోజనం చేసి పడుకుంటానని వెళ్ళి గది తలుపులు వేసుకున్నది. మరుసటి రోజు ఉదయం ఇంట్లో కనపడలేదు, ఇంత వరకు తిరిగి ఇంటికి రాలేదు. ఆమె భర్త కుమ్మరి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సదరు మహిళ ఇంట్లో ఉన్నప్పుడు తెల్లని టాప్, చున్ని వేసుకొని వెళ్ళిందని, చామన చాయ రంగు కలదన్నారు. ఆచూకీ తెలిసిన వారు 8712661847, 8712656764, 8712656731 ఫోన్ నెంబర్ లకు సమాచారం ఇవ్వగలని ఎస్ఐ కోరారు.

## మల్యాల పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**మల్యాల, జులై 21(మన వార్త ప్రతినిధి)**

డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమంలో భాగంగా మల్యాల పోలీస్ సర్కిల్ స్థాయిలో సోమవారం వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించినట్లు సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండల స్థాయి టోర్నమెంట్లో భాగంగా ముందుగా క్రీడాకారులకు యాంటీ డ్రగ్ కు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం టోర్నమెంట్ను ప్రారంభించారు. ఇందులో గెలిచిన టీంను జిల్లా స్థాయి టోర్నమెంట్కు పంపనున్నట్లు సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు పోలీస్ వారి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు పట్టించుకోని సంబంధిత అధికారులు



**కల్వకుర్తి.జులై 21. మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ రోడ్లో గల సికేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళు పట్టించుకోని అధికారులు మిషన్ భగీరథ నీళ్లు లీకై ఏరులై పారుతున్న మిషన్ భగీరథకు చెందిన అధికారులు పట్టించుకునే నాధుడు కరువయ్యారు. మిషన్ భగీరథలో పనిచేసే వ్యక్తులు చాలావరకు డ్యూటీలు సరిగ్గా చేయరని వద్దు నా పొద్దున ఓ రామ చిలక అనే విధంగా వచ్చి పోతుంటారని వారి నిర్లక్ష్యం కారణంగానే హైదరాబాదు రోడ్డులోని పార్క్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలి మంచినీళ్లు ఉబికి వస్తూ రోడ్డు పైకి ఏరులై పారుతుంది.నీరు వృధాగాపోతున్నపట్టించుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగామిషన్ భగీరథ నీళ్లను వృధాగా వదిలేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని.మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి నీటి లీకేజీని అరికట్టి మంచినీటి వృదాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## చదువు చెప్పిన గురువుని సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్



**-వేములవాడ రాజన్న ఆలయ ఫోటో కాల్ కార్యాలయంలో గురువు రవి సార్ ని సన్మానించిన ఓదెల నరేష్....**

**వేములవాడ జులై 21 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరపు రవి వారి సతీమణి లత కుటుంబ సభ్యులు వేములవాడ రాజన్న ను దర్శించుకున్నారు.దర్శనం అనంతరం ప్రోటోకాల్ ఆఫీస్ లో స్వామివారి వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు నరేష్ వికలాంగుడు నరేష్ కి తాను చిన్నతనంలో గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన రవి ని గుర్తు చేసుకోవడం జరిగింది. జగిత్యాల జిల్లా ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.వేములవాడ రాజన్న వారి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని మా గర్శకుర్తి పాఠశాల తరఫున వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎప్పటికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మీ స్టూడెంట్ ఓదెల నరేష్

## అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహార దీక్షవాయిదా వేయడం జరిగింది..



**వేములవాడ , జూలై 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి, హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం గత సంవత్సరం కాలం నుంచి పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో మండలంలో ఉన్న అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వానికి పత్రికా ముఖంగాతెలియజేయడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణ పనులకు ముందుకు వచ్చిన సందర్భంలో తాత్కాలికంగా రిలే నిరాహార దీక్షలు వాయిదా వెయ్యాలని అఖిలపక్షం నిర్ణయం తీసుకున్న సందర్భంలో బ్రిడ్జి నిర్మాణం త్వరతగితన చేపట్టకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఈ ప్రభుత్వానికి పెద్ద ఎత్తున బుద్ధి వచ్చే విధంగా పోరాటాలు చేయడానికికూడా వెనుకడుగు వేయమని తెలియజేస్తూ అదేవిధంగా దేశాయ్ పల్లి గ్రామంనుంచి, కొదురుపాక వెళ్లే రహదారి దేశాయిపల్లి ఊరు చివరన ఉన్న బ్రిడ్జి సమీపంలో రోడ్డు పూర్తిగా అధ్వాన స్థితిలో తయారయింది కాబట్టి అది కూడా మరమ్మత్తులు చేపట్టాలని, ఈ మధ్యకాలంలో కూడా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , మరియు జిల్లా కలెక్టర్ కూడా సందర్శించడం జరిగింది. ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది కూడా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, మరియు జిల్లా కలెక్టర్ కి బోయిన్పల్లి మండలం అఖిలపక్షం ఆధ్వర్యంలో స్తంభంపల్లి బ్రిడ్జి పనులు చేపడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి అఖిలపక్ష నాయకులు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, నరసింహ చారి, బొంగోని అశోక్ గౌడ్, రాజూరి కిరణ్, కళ్యాణ అనిల్, సిపిఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ బీఎస్పీ నాయకులు పెగ్గర్లా మహేందర్, తాజా మాజీ సర్పంచుల ఫోరం, రాష్ట్ర అధ్యక్షులు, అక్కనపెల్లి కరుణాకర్,అక్కనపెల్లి కళ్యాణ్, అక్కనపెల్లి కార్తీక్, అక్కనపల్లి అజయ్, పో త్తూరిశంకర్. తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వివాహిత మృతి...



**జైనూర్ జూలై 21 ( మన వార్త )** ప్రతినిధి మండలంలోని గ్రామ పంచాయతీ పోచంలోద్ది కొండపటర్ కి చెందిన సిడం కన్నీ బాయి (44) ని నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో నిద్రనుండి మేల్కొని తన భర్త కి విషయం తెలియజేయగా అదే గ్రామానికి చెందిన ఆటోలో జైనూర్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. జైనూర్ నుండి ఉట్నూర్ కి రిఫర్ చేయడం జరిగింది, అక్కడినుండి అదిలాబాద్ రిమ్స్ కి రిఫర్ చేయడంతో చికిత్స ఆలస్యం అవడంతోటే మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం జరిగింది.అని కుటుంబ సభ్యులు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కలకొండ చింతపల్లి వెంకటయ్య గౌడ్



**జూలై 21 మన వార్త ప్రతినిధి**

మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఈరోజు తమ గ్రామ అభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డినారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కలకొండ సమాజ సేవకుడు కలకొండ గ్రామ ఆపద్బాందవుడు చింతపల్లి వెంకటయ్య గౌడ్.గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంగతి మనకు తెలిసిందే తన సొంత నిధులతో ఊర్లో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాడు. కలకొండ గ్రామంలో ఉన్న ఆలయాలను తన సొంత డబ్బులతో కట్టించిదేవతలనుప్రతిష్ఠించారు.కలకొండ గ్రామంలో నిఘా వ్యవస్థ సరిగ్గా ఉండాలని సి.సి. కెమెరాల ఏర్పాటు చేశారు.ఊర్లో ఉన్న పాఠశాలలకు మౌలిక సదుపాయాలుకల్పించారు. ఎవరైనా అకారణంగా మరణిస్తే తన వంతుగా 5000 రూపాయల సహాయాన్ని ఆ కుటుంబానికిఅందించారు.ఊరికి అన్ని తానై ఊరికి అండగా నిలిచిన వ్యక్తి కలకొండ చింతపల్లి వెంకటయ్య గౌడ్. గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ రోజు మాడుగుల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని కలకొండ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఉండి ఇంకా గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ రోజు కల్వకుర్తి శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూరెలు,సుమన్ గౌడ్,మల్లేష్ గౌడ్,నాయిని,నగేష్ మాజీ వార్డ్ మెంబర్.బుచమయ్య, నరసింహ, డొంకి సాయిలు, నాయిని సత్యనారాయణ, నకరికంటే యాదయ్య, రంజి, లక్ష్మణ్, చంద్రు, బూరెల శేఖర్, మేకల సైదులు,బూరెల చిన్న నరసింహ,రహీం,పల్లె సైదులు, మల్లేష్, పులి ఎల్లయ్య, యాదయ్య, జంగయ్య, చంద్రయ్య, నగిల్ల కొండలు, డోంకి సైదులు, తదితరులు ఉన్నారు

## మహానంది అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం..



**గంభీరావుపేట. జూలై 21 మనవార్త ప్రతినిధి..**

మల్లేశం యాదవ్ ను సన్మానించిన న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ ను న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలలయం లో నాయకులతో కలిసి సోమవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. మల్లేశం యాదవ్ ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డు సొంతం చేసుకున్నాడు. దీంతో నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.వీరివెంట సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణ రావు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులు వెంకట్ యాదవ్ లక్ష్మణ్ కమలాకర్ రెడ్డి గంధ్యాడపు రాజు రత్నాకర్ సురేందర్ రెడ్డి లింగం యాదవ్ మల్లేశం యాదవ్ శేఖర్ గౌడ్ హన్మాంతరెడ్డి శ్రీమతి తదితర నాయకులు ఉన్నారు.


## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్నసిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నూనె మల్లేష్ యాదవ్



**వేములవాడ , జూలై 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

కోనరావుపేట మండలం గొల్లపల్లి వట్టిమల్ల గ్రామానికి చెందిన నూనె మల్లేష్ యాదవ్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నియామకం సోమవారం రోజు నుండి అమలులోనికి వచ్చును. నా నియామకానికి సహకరించా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెంట అజయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి బీసీల ఐక్యతకు పాటుపడి రానున్న ఎలక్షన్ లో బీసీలకు గెలుపు కొరకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణ పనులు ఆపడం దురదృష్టకరం నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు



**గంభీరావుపేట జూలై 21 మన వార్త ప్రతినిధి...**

గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు పాత్రకేల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండూరి రవీందరావు హాజరయ్యారు, ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంకు సంబంధించినటువంటి నిర్మాణ పనుల్లో భాగంగా అటువంటి గొప్ప నాయకుని విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజ చేసి తర్వాత నిర్మాణ పనులు జరుగుతుండగా ఆపివేయడం దురదృష్టకరమని తెలిపారు, తెలంగాణ రాష్ట్రం కొరకు ఎన్నో ఉద్యమలు చేసి తెచ్చుకున్న తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విషయంలో జయశంకర్ కీలక పాత్ర పోషించిన, కల నెరవేరేటప్పుడు ఆయన లేకపోవడం బాధాకరమని, అటువంటి నాయకుని విగ్రహ ప్రతిష్ట నిర్మాణ పనులు జరుగుతుంటే ఆపడం సరైన పద్ధతి కాదని, ప్రత్యేక రాష్ట్రం కొరకు ఉద్యమాలు జరుగుతున్నప్పుడు ఆయన అడుగుజాడలను కేసీఆర్ అవలంబించారని అటువంటి గొప్ప నేత విగ్రహాన్ని నిర్మాణ పనులు ఆపడానికి సరైన పద్ధతి కాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాపా గారి వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, టన్ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, లక్ష్మణ్ రాజు మాజీ వార్డ్ మాజీ మెంబర్, ఎంపీటీసీలు, మాజీ గ్రామ సర్పంచ్లు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫిడెన్స్...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ ఫ్రోలింగ్ పాయింట్స్ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలి. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనాగత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని , అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని, వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నమని , పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలి. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలిని , గిరిజనులు అంటు వ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలిని , పీహెచ్ సీ సెంటర్లు , ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలిని , పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలి. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందే.. కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిస్తున్నమని , వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాం. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలని అప్రమత్తం చేయాలని , ఆస్తి , ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదు. డీలర్ల దగ్గర ఎంత స్టాక్ ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా వైద్యాధికారి మనోహర్ , సివిల్ సప్లై అధికారి రోజా రాణి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యా సమస్యలపై ఈ నెల 23న విద్యాసంస్థలు బంద్...



**–ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్..**

**ఇల్లంతకుంట జులై 21 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బండారి చందు గౌడ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, వెంటనే విడుదల చేయాలని,గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని,మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని,విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని,ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని,ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని. విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని. నూతన జాతీయ విద్య విధానం(ఎన్. ఈ. పి 2020) తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని. పైన పేర్కొన్న డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను మండలంలో విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సావనపెల్లి విష్ణు,జుట్టు సురేందర్,ఏనుగుల అరవింద్,రాజు,అనిల్,అఖిల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగ్గైన సేవలందించాలి



**–సిఎన్జి గ్యాస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...**

**హనుమకొండ జులై 21( మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా మడికొండ హైదరాబాద్ హైవే లో గల ఆదిత్య నూతన సిఎన్జి గ్యాస్ స్టేషన్ ను సోమవారం మంత్రి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,దొంతి మాధవ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ సిఐ ను సన్మానించిన మాజీ ఉపసర్పంచ్



**గజ్వేల్ జూలై 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికుమార్ ను సోమవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ భూషణం గౌడ్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు వారితో రాయపోల్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమద్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి, మాజీ సర్పంచ్ బంధారం మల్లేశం,యాదవ సంగం అధ్యక్షులు దయ్యల పోచయ్య, అంబళ్ల ఎల్లం, అంబళ్ల మహిపాల్, బాలయ్య, మధు,తదితరులు పాల్గొన్నారు

## జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ..



**–భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి..**

**–పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు,..**

**–వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు,...**

**వేములవాడ , జూలై 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్ధం చేశామని అన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు.

## తూప్రాన్ లో ఉజ్జయిని మహంకాళి జాతర ఉత్సవాలు



**–గావు, రంగాలను తిలకించడానికి అశేష సంఖ్యలో హాజరైన భక్తజనులు...**

**తూప్రాన్ జులై 21(మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ పట్టణంలో ఉజ్జయిని మహంకాళి జాతర ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా కొనసాగాయి. గావు, రంగాలను తిలకించడానికి తూప్రాన్ మున్సిపల్ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అశేష సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. రంగం కార్యక్రమంలో ఏర్పుల సుజాత భవిష్యవాణి వినిపించగా, లింగ గావును పోతరాజు చరణ్, కుంభ గావును ఏర్పుల రాంప్రసాద్ లు చేపట్టి భక్తులను అలరింప చేశారు. పట్టణంలోని వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో పలహారం బండ్ల ఊరేగింపు అట్టహాసంగా నిర్వహించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకొని ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరిగణేష్ రెడ్డి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దగ్గరుండి ఏర్పాటు చేశారు. . ఉత్సవాలలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా తూప్రాన్ ఎస్సై శివానందం ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ప్రభుత్వం...



**–బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అ బి. వృ ద్ధ కి సహకరించాలి...**

**పెబ్బేరు. జూలై21 (మన వార్త ప్రతినిధి)**

10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేడుబీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వకుండా కాలం గడిపిందని కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఒక్క వనపర్తి జిల్లా లోనే 36,323 కుటుంబాలకు రేషన్ కార్డు ఇచ్చి అండగా నిలబడిందని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా కాలం గడుపుతే సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఆదుకోవాలని మేనిఫెస్టో లో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 61,687 రైతులకు 49,11,43,107 కోట్ల రూపాయలను రుణమాఫీ చేశారని అన్నారు. రైతు భరోసా కింద 175869 రైతులకు 205 కోట్లు ఇచ్చి పంటల పెట్టుబడికి సహాయంగా నిలిచామని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కృష్ణానది , గోదావరి నీళ్ళ వాట కోసం నోరు మెదపని నాయకులు రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వరి పండించిన రైతు నుంచి ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొంటూ సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పల్లెలో ఇందిరమ్మ ఇల్లు ఉండాలని ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం వారికి సోలార్ ప్లాంట్లను, పెట్రోల్ బంక్ లను,ఆర్టీసీ బస్సుల ఓనర్లను చేసి వారి అభివృద్ధికి సహకరిస్తుందని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా కుల గణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వచ్చే స్థానిక ఎలక్షన్లో 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈనెల 25న న్యూఢిల్లీ తల్క టోరా స్టేడియంలో భాగీ దారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని అందులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ రాష్ట్రాల ఓబిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని,కావున వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా,వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్,జానంపేట నాగరాజు,మన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాలిపల్లి లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు..



**ఇల్లంతకుంట జూలై 21 (మన వార్త ప్రతినిధి):** ఇందిరా మహిళా శక్తి సంబరాలను పురస్కరించుకొని ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో జీవన జ్యోతి,వీఓ,29 మహిళ సంఘాల సభ్యులు సోమవారం ఇందిర మహిళా శక్తి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వీఓ సభ్యులు మాట్లాడుతూ కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చే కోటీశ్వరాలను చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యంలో బాగంగా కొత్తగా సంఘాలలో లేని నిరుపేదలను గుర్తించి కొత్త సంఘాలను చేయాలని కిషోరబాలికల,సంఘాలను15 సంవత్సరముల నుండి 18 సంవత్సరముల వయస్సు వారిని అదేవిధంగా 60 సంవత్సరముల పై బడిన వారిని వృద్ధ సంఘాలను అన్ని గ్రామాల్లో వికలాంగులను గుర్తించి వికలాంగుల సంఘాలను చేయాలని ప్రభుత్వము నుండి ఆదేశాలున్నాయని తెలిపారు.అదేవిధంగా బ్యాంకు లింకేజీ,ప్రతి సభ్యురాలు కు వర్తించే లోన్ బీమా రెండు లక్షల వరకు,ప్రమాద బీమా పది లక్షల వరకు వర్తిస్తుండడం,ఇవే కాకుండా ఇందిరా మహిళా శక్తి పాలసీల గురించి మహిళలు గ్రామీణ ప్రాంతాలలో పెరటి కోళ్ల పెంపకం,ఎంటర్ప్రైజెస్,ద్వారా వ్యాపారాలు,చేసుకోవడం,స్కూల్ పిల్లలకు యూనిఫామ్ టైలరింగ్,ప్రత్యేకంగా ప్రభుత్వం మహిళా సంఘాలకు వీరు తీసుకున్న బ్యాంకు లోన్లపై (వీ ఎల్ అర్) వడ్డీ లేని రుణాలు,505370 రూపాయలు మంజూరు చేయడం తో మహిళలు సంతోషం తో ఏర్పాటు చేసుకున్న సమావేశం లో బతుకమ్మ లు పేర్చుకొని బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం విఓ తాజా,మాజీ,కార్యావర్గ,సభ్యులకు శాలువాల తో సన్మానించారు.

## అప్పుల బాధతో యువకుడి మృతి




**తూప్రాన్ జులై 21 (మన వార్త ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన చిన్న లింగు సాయి కృష్ణ గౌడ్ (29) అప్పుల బాధ తాళలేక ఈనెల 18న గడ్డి మందు సేవించాడు. కుటుంబ సభ్యులు గమనించి తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయి కృష్ణ గౌడ్ సోమవారం ఉదయం మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు చిన్నాన్న సురేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 యాదగిరి తెలిపారు. మృతుడి మరణం పట్ల ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



**-జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్...**

**జగిత్యాల ,జూలై 21 (మనవార్త ప్రతినిధి సాకేత)**

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ అదే విధంగా మిగతా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల స్థానిక పద్మ నాయక కల్యాణ మండపంలో బోయినపల్లి భరతేశ్వర రావు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఎంపిపిఎస్ నర్సింగాపూర్ మండలం జగిత్యాల రూరల్ గారి పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై భరతేశ్వరరావును సన్మానించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భరతేశ్వర రావు సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గాయత్రి దేవి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి లు రాజేందర్ రావు ,గంగాధర్ ,హరీష్, విజయ్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం..



**ఇల్లంతకుంట జూలై 21 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో సోమవారం రెడ్డి సంఘం లో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి,(కరీంనగర్) వారిచే ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన,ఉదయం 9 గంటలకు,ఉచిత కంటి పరీక్ష లు ప్రారంభం చేసి సాయంకాలం 5 గంటల వరకు నిర్వహించారు.ఈ నిర్వహించిన కంటి పరీక్ష లో అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరిగిందన్నారు.కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి కరింనగర్ ఆసుపత్రికి రావాలని ఐదుగురి కంటే ఎక్కువ ఉన్నచో తమ ఆసుపత్రి రవాణా సౌకర్యం కోసం బస్సు ను పంపుతామని ఆసుపత్రి సిబ్బంది నవీన్,రాజు తెలిపారు.ఉచిత శిబిరంలో 100 మందికి కంటే ఎక్కువనే పరీక్షలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో కంట్టి ఉచిత పరీక్షలు చేసిన,శరత్ మాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ సిబ్బందికి కృతజ్ఞ్యతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వాణి దేవేందర్ రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి,తాటికొండ అంజయ్య,కుంబం సూర్య నారాయణ,ముత్యాల మల్లారెడ్డి,సింగిరెడ్డి రమణా రెడ్డి,మహిపాల్ రెడ్డి,నర్శింహ్మారెడ్డి,తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు..



**-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరిక...**

**-లి జాగిలం రాంబో తో పట్టణంలో తనిఖీ...**

**జమ్మికుంట, జులై 21( మన వార్త ప్రతినిధి):**
నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.నార్కోటిక్ జాగిలం రాంబో తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా, కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి జమ్మికుంట పట్టణ పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేసారు. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ కపిల్ కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## ఇరవై ఏళ్లుగా అమ్మవారికి తొలిబోన సమర్పిస్తున్న నోముల మైసయ్య



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 21, మనవార్త.**
ఉప్పల్ నియోజకవర్గంలోనీ కురుమ నగర్ కాలనీలో ఆషాడ బోనాల ఉత్సవాలు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గత 20 సంవత్సరాలకు పైగా ఆచారంగా, ఆనవాయితీగా వస్తున్నటివంటి మొదటి బోనం ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్ నోముల మైసయ్య ఇంటీ నుండి బయలుదేరి ఊర బోనంతో డప్పు డోళ్ళ వాయిద్యాలతో బంగారు మైసమ్మ అమ్మవారికీ కాలనీ వాసులతో కలిసి తొలి బోనం సమర్పించారు. ఈ బోనాల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు బోరంపేట మురళీ, కోళ్ల బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపకులు నోముల మైసయ్య మాట్లాడుతూ అమ్మవారీ చల్లని చూపులు, దయ భక్తులందరి మీద ఉండాలని, అలాగే అందరినీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ, కాలనీ వాసులదరికి బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ బోనాల పండుగలో కొలుపుల ఆంజనేయులు, సజనపు సోమయ్య, దామెర రమేష్, శీలం నరసింహ, భద్రయ్య, జోగునరసింహ,జోగు రాములు, శ్రీశైలం సోమయ్య, మైల శ్రీధర్, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు


## ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి



**-లి బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 21, మనవార్త.**
వరంగల్ రహదారిలో మార్గంలో ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణం అంశంపై జాతీయ రహదారుల రీజనల్ డైరెక్టర్ ని కలిసిన ఏనుగు సుదర్శన్‌రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం రహదారి గుండా అనునిత్యం కళాశాలలతో పాటు యాదాద్రి దైవదర్శనం కొరకు వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉన్న క్రమంలో అనేక ప్రమాదాలకు ఆవాసంగా మారిందని ఈ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కొరకు టెండర్ ప్రక్రియలో గణనీయమైన ఆలస్యం జరుగుతుందని, లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఈ అండర్ పాస్ ను త్వరితగతిన పూర్తి చేయాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## డిఎస్పి మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సంబ్బని వెంకట్..



**జమ్మికుంట, జులై 21( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ డివిజన్ ఏసిపి మాధవి భర్త మహేష్ గుండెపోటుతో మృతి చెందగా మహేష్ మరణానికి చింతిస్తూ సోమవారం ప్రముఖ సామాజిక వేత్త సబ్బని వెంకట్ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఆయన వెంట ఎస్పీ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన..



**జమ్మికుంట, జులై 21( మన వార్త ప్రతినిధి):**
సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళాను హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 85 ప్రముఖ కంపెనీల హెచ్ఆర్ లు హాజరై సుమారు 5000 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. మెగా జాబ్ మేళాను ప్రకటించినప్పటి నుండి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో సమావేశమై వారందరిని సమన్వయపరుస్తూ గ్రామంలోని నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా గురించి వివరించి వారితో దరఖాస్తు చేయించారు. కాగా సోమవారం మెగా జాబ్ మేళాకు భారీ సంఖ్యలో ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతి, యువకులు తరలివచ్చారు. ఈ మేళాలో ప్రముఖ సంస్థలు హాజరయ్యాయి. నిరుద్యోగులు భారీ సంఖ్యలో హాజరు కావడంతో వారికి భోజన సదుపాయాలు కల్పించి సాయంత్రం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత రాజకీయాల అవసరం లేదని, ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రజల కష్టాలు తీర్చడమే తన అజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, శ్రీనివాస్, మాజీ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు రమాదేవి కుమారస్వామి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, సదానందం, పాల కిషన్, మారేపల్లి సుశీల, సృజనకుమారి, మంజుల, నాయకులు ఆంజదుల్లాఖాన్, రాజేశ్వర్ రావు, తిరుపతి రెడ్డి, తన్ రెడ్డి, కొండ్ర నరేష్, రోశెందర్, కేసరి మధుకర్ రావు,దిల్ శ్రీనివాస్, కాసనగోని కిరణ్
తదితరులు పాల్గొన్నారు.